ప్రజాశక్తి

Vol. 2, no. 11

(Jan. 12, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 11

(Jan. 12, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486

12 పేజీలు 3 అణాలు

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 12—1—47 ఆదివారం [సంచిక 11

అశోకమెహతాకు దేవిడీమన్నా

తిరువాన్కూరునుండి బహిష్కరణ

తిరువేంద్రం, జనవరి 10

తిరువాన్కూరు విద్యార్థి కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించుటకై వెళుతున్న శ్రీ అశోకమెహతాను 'తెన్‌మలై' స్టేషనులో సంస్థానోద్యోగులు దింపివేశారు. ప్రొద్దుటే ఆయనను, పరివారాన్ని సంస్థానపు సరిహద్దుల వెలుపల 'తెన్‌కాశి'లో దిగపెట్టేశారు.

కాన్పూరులో 80 వేల కార్మికుల సమ్మె

కాల్పులను ఖండిస్తూ రాష్ట్ర కాంగ్రెసు కమిటీ తీర్మానం

(మా విలేఖరి)

కాన్పూరు, జనవరి 10

6 వ తేదీని కార్మికులపై పోలీసులు తుపాకులు కాల్చడంవల్ల మొత్తం 8 గురు చనిపోయారు. 60 మందికి పైగా గాయాలు తగిలినట్లు అధికారవార్తలవల్ల తెలుస్తోంది. 24 గంటలూ కర్ఫ్యూ అమలులో ఉంది.

దాదాపు 30 మిల్లులలో 80000 మంది కార్మికులు సమ్మె సాగిస్తూనే ఉన్నారు.

ఈవేళ యు. పి. రాష్ట్ర కాంగ్రెసుకమిటీ పోలీసు కాల్పులను ఖండిస్తూ తీర్మానించింది. నిష్పాక్షిక విచారణ జరపాలని ప్రభుత్వాన్ని కోరింది.

గుమాస్తాల సమ్మెలో 300 మంది అరెస్టు

అసమ్మతిగా విద్యార్థుల సమ్మె

కలకత్తా, జనవరి 10

వర్తపుశాఖ గుమాస్తాల సమ్మెకు సానుభూతిగా నేడు కలకత్తాలో భారత ప్రభుత్వ గుమాస్తాలు ఒకరోజు సమ్మె చేశారు. అన్ని ఆఫీసులవద్ద తీవ్రంగా పికెటింగు జరిగింది. పోలీసులు అనేక ప్రాంతాలలో లాఠీఛార్జీలు జరిపారు. 12 గురికి గాయాలు తగిలాయి. 300 మందివరకు అరెస్టు అయ్యేరు. వారిలో 30 మంది స్త్రీలు. ఇద్దరు పత్రికా విలేఖరులు కూడా అరెస్టు అయ్యేరు. స్త్రీలను జెయిలు మీద విడిచిపెట్టారు.

బెంగాల్ ప్రభుత్వపు గుమాస్తాలు కూడా కొందరు సమ్మెలో చేరినట్లు తెలుస్తూంది.

సమ్మెదారులతో సానుభూతి చూపుతూ విద్యార్థులుకూడ పికెటింగులో పాల్గొన్నారు. అరెస్టయినవారిలో విద్యార్థులు, విద్యార్థినులు కూడ వున్నారు. బెంగాల్ స్త్రీవిద్యార్థిసంఘం అధ్యక్షురాలు, రాష్ట్ర విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు, సుర్మాలోయ విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి, అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులిద్దరు అరెస్టుచేయబడ్డారు.

పోలీసులు చేసిన లాఠీచార్జీలకు, అరెస్టులకు అసమ్మతిగా రేపు (11 వ తేదీన) పాఠశాలల, కళాశాలల విద్యార్థులు సమ్మె చేయాలని అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి, అఖిలబెంగాల్ విద్యార్థినీసంఘం కార్యదర్శి ప్రకటించారు.

కొచిన్‌లో నావికులపై తెల్లవారి దౌర్జన్యాలు

(మా విలేఖరి)

కొచిన్, జనవరి 10

కొచిన్ హార్బరులో 'కుక్రీ' అనే యుద్ధనావమీద భారత నావికులు సమ్మె చేసినట్లు అసోసియేటెడ్ ప్రెస్ ప్రకటించింది.

ఈ సమ్మెకు తెల్ల ఆఫీసర్లు భారత నావికులపై చేస్తూన్న దౌర్జన్యాలే కారణం. ఆఫీసర్లు తిట్టడం, కొట్టడం చాల హెచ్చుగావుంది. తెల్ల ఆఫీసర్ల ఎంగిలిప్లేట్లు కడగడానికి నిరాకరించారని ఇద్దరు నావికులను 80 రోజులు శిక్ష విధించారు. దీనిపై నావికులంతా ఏకమై నౌకాదళాధిపతివద్ద చెప్పుకున్నారు. కాని, అతడుకూడా తిట్టడంచేత గత్యంతరం లేక కుక్రీ నౌకమీదనున్న 200 మంది నావికులూ సమ్మె చేశారు. అధికారులు 'వెంగురు[illegible]

పిలిచిన సమ్మెదారులను అరెస్టు చేయమన్నారు. కాని, వారు నిరాకరించారు. అప్పుడు 'బమైకా' యుద్ధనావమీది తెల్ల సైనికులను రప్పించి 56 గురిని అరెస్టు చేశారు.

కొచిన్ రేవునుబాగా పెంచితమ సామ్రాజ్యవాదస్వార్థాలకు బాగా వుపయోగించుకోవాలని బ్రిటిష్‌వాళ్ళప్లాను. అదిసహజమైన హార్బరు. సంస్థానంలోనిది కావడంచేత తమకు అడ్డువుండదు. ఆదృష్టితో నౌకాయుద్ధ పాఠశాలలుకూడా అక్కడ తెరిచారు. ఈప్రదేశంలోకి భారతీయుల తిరుగుబాటు ధోరణిని అడుగుపెట్టనివ్వకూడదనీ; దానిని మొదట్లోనే తుంచివెయ్యాలనీ ప్లానువేశారు. తెల్లఆఫీసర్లు క్రౌర్యంతో భారతీయనావికులను అణచాలని చూస్తున్నారు.

ఈపరిస్థితులపై వెంటనే కలుగచేసుకోవలయునని తాత్కాలిక ప్రభుత్వ సభ్యులు నెహ్రూ, పటేల్, బలదేవసింగ్‌లకు, కొచిన్ ప్రజామండలి అధ్యక్షులు, కమ్యూనిస్టు నాయకులు తంతిపంపారు.

ప్రజల నణచుటకు ప్రభుత్వపు ఉరుకులు

మద్రాసులో నిరసన సభ

(మా విలేఖరి)

మద్రాసు, జనవరి 10

జిల్లా కమ్యూనిస్టు కమిటీ, అనేక కార్మికసంఘాల ఆధ్వర్యాన నిన్న సాయంకాలం పీపుల్సు పార్కులో బహిరంగసభ జరిగింది. మీటింగుకుముందు 'పోలీసు రాజ్యం నశించాలి', 'నిర్బంధ విధానం నశించాలి' మొదలగు నినాదాలతో బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది. సభలో కామ్రేడ్ గణేశన్, రామకృష్ణన్, వావిలాల గోపాలకృష్ణయ్య, ఎ. యస్. కె. అయ్యంగార్‌లు ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని ఖండిస్తూ ఉపన్యసించారు. కాంగ్రెసుమంత్రుల గుడ్డితనం చూసి, అధికార్లు ప్రజోద్యమాలను ధ్వంసం చేయడానికై ఉరుకులు పెడుతున్నారని చెప్పారు. నిర్బంధించబడినవారిని అందరినీ విడుదలచేయాలని సభలో తీర్మానం చేయబడింది.

బొంబాయి రాష్ట్రంలో వార్లీల గెరిల్లాపోరాటం

30,000 మందిలో అపూర్వ చైతన్యం

దహను, జనవరి 10

వార్లీ ఆదివాసుల గ్రామాలపై బొంబాయి కాంగ్రెసుమంత్రివర్గం హయాములో తీవ్రమైన విధ్వంసవిధానం సాగించబడుతూంది. వైర్లెస్ పరికరాలు, మరఫిరంగులు మొదలగు ఆయుధాలతో సైనికులు దహనుకు పంపబడ్డారు. అక్కడినుంచి వారు గ్రామాలపై దాడివెడలి వాటిని ధ్వంసం చేస్తూ మరల షావుకార్లను, జమీందార్లను ప్రతిష్ఠిస్తున్నారు.

ఇంచుమించు 30 వేలమంది ఆదివాసులు పోలీసు, జమీందారీ, షావుకారు హింసలను ఎదిరించి గెరిల్లాయుగం [illegible]

సైనికులూ, పోలీసులూ వెంట ఉండడం ఇష్టంలేదని గాంధీజీ

దాసపరా, జనవరి 9

ఈ వేళ గాంధీజీ ప్రార్థన సభలో యిలా ఉపన్యసించారు:

"నా వెంట పోలీసులు, సైనికులు వస్తున్నారని భయపడి, చాలమంది గ్రామస్థులు ఊరువిడిచి వెళ్ళిపోయినట్లు నేను విన్నాను. అందువల్ల ఎక్కువమంది ముస్లిములు ప్రార్థన సభకు రాలేదు. నారక్షణకు పోలీసులు, సైనికులు వెంటరావడంనాకెంతమాత్రం ఇష్టంలేదు. కాని, బెంగాల్ ప్రభుత్వం నాకీరక్షణ ఇవ్వాలని నిశ్చయించుకుంది. దేవుడుతప్ప నన్ను రక్షించేవారెవరు? నేను జబ్బుపడితేగాని, మరోబాధకు గురిఅయితేగాని నన్ను చావునుండి ఎవరు తప్పించగల్గుతారు? నిరపరాధులకు భయం అనవసరం. బెంగాల్లో లీగ్ మంత్రివర్గం అధికారంలోవుంది. నా వెంట పోలీసులు, సైనికులు రావడం మీకిష్టంలేకపోతే, ఆ విషయం మీరు మంత్రివర్గానికి తెలియజేయండి మీ అతిథినైన నాకు రక్షణ ఏమైనాఅవసరమైతే, మీరేఇస్తామనిచెప్పండి"

రాజకీయ చతురతతో మన సమస్యలు పరిష్కరించుకోవాలి

నూతనప్రభుత్వసభ్యుడు ఆజాద్

కలకత్తా, జనవరి 10

తాత్కాలిక ప్రభుత్వంలో విద్యాశాఖకు మంత్రిగా నియమించబడిన మౌలానాఆజాద్ దిగువ ప్రకటన చేస్తున్నారు:

"తాత్కాలిక ప్రభుత్వం మొదటఏర్పడినప్పుడు, నన్ను అందులో వుండమని చాలామంది మిత్రులు ఒత్తిడిచేశారు. ముస్లింలీగు ప్రభుత్వంలో ప్రవేశించాక మార్పులు జరుగుతూన్నప్పుడుకూడా నన్ను చాలామంది బలవంతంచేశారు. బయట వుండటంవల్లనే నేను దేశానికెక్కువ సేవచేయగలుగుతానని అనుకొన్నాను. చాల కారణాలవల్ల నేను ప్రభుత్వంలో చేరడానికిష్టపడలేదు. కాని, గాంధీజీ మొదలయిన వారుకూడా నిర్బంధ పెట్టడంవల్ల, అంగీకరించక తప్పిందికాదు.

"నేటి భారత రాజకీయాలలో రాజనీతి చతురత చాలాఅవసరమని నేను కొద్దిరోజులుగా భావిస్తున్నాను అంతర్జాతీయపరిస్థితులు మనకెంతో అనుకూలంగావున్నాయి. అందువల్ల, మనపాలసీలో నూతన దృక్పథం అవసరమని నమ్ముతున్నాను. అయితే మనకష్టాలన్నీ తీరిపోయినట్లు నేను భావించడంలేదు. ఇంకా చాల సమస్యలను మనం పరిష్కరించుకోవలసియుంది. అందుకు దూరాలోచన, రాజనీతిచతురత అవసరం. అందుకే నేను ప్రభుత్వంలో చేరడానికంగీకరించాను."

వేరే సిక్కు రాష్ట్రానికి ప్రయత్నం

ఢిల్లీ, జనవరి 9

గ్రూపింగు పద్ధతిని ఆమోదిస్తూ కాంగ్రెసు చేసిన తీర్మానం సిక్కులకు అపచారం కలిగిస్తోందనీ, అందువల్ల 14 జిల్లాలతోగూడిన వేరే రాష్ట్రానికి సిక్కులు ఆందోళన [illegible]

కొండపర్వలో రైతుల అరెస్టు

మొఖాసాదారుకు పోలీసుల మద్దతు

బెజవాడ, జనవరి 10

తిరువూరుతాలూకా కొండపర్వలో కారంగుల రంగయ్య, పాలాటి సుబ్బారావు, గంధం గురునాధం, నర్రా పిచ్చయ్య, రామానుజం సుబ్బయ్య, రామానుజం రంగయ్య, గొడ్డటి పిచ్చయ్య, రామిశెట్టి గోపయ్యగార్లను అరెస్టు చేశారు. అరెస్టులకు ముందునుండి రైతులు తమ పొలాలోకి వెళ్ళకుండా మొఖాసాదారు 144 వ సెక్షన్ అమలు జరిపించాడు. ఇప్పుడు అరెస్టు చేయబడిన పై 8 మంది రైతులను బెజవాడ సబ్‌కలెక్టరువద్ద నేడు హాజరుపెట్టారు.

వేటపాలెంలో కమ్యూనిస్టుల అరెస్టు

వేటపాలెం, జనవరి 9

"ప్రజాశక్తి" పంచుతుండగా వేటపాలెం పోలీసులు కామ్రేడ్ పూచా వెంకటేశ్వర్లను అరెస్టుచేసారు. "ప్రజాశక్తి" పేపర్లకట్ట లాక్కున్నారు. కామ్రేడ్స్ సజ్జా భాస్కరరావు, మేడిశెట్టి నాగయ్య, నరాలశెట్టి సుబ్బారావు, బాణాల రంగనాయకులు, కొప్పరపు సుబ్బారావు, అరణ వెంకటేశ్వ[ర్లు], బాణాల అంకమ్మగార్లను కూడ మొత్తం [illegible]దిని అరెస్టుచేశారు.

కాంగ్రెసు నిర్ణయం అస్సాంకు పెద్దదెబ్బ

షిలాంగ్, జనవరి 10

అస్సాంరాష్ట్ర కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీకార్యదర్శి మహేంద్రమోహన్‌చౌదరి ఇలా ప్రకటిస్తున్నారు.

"కాంగ్రెసు బ్రిటిష్ ప్రకటనను ఆమోదిస్తూచేసిన తీర్మానం (నిర్బంధ గ్రూపులను గూర్చి) అస్సాంరాష్ట్రానికి పెద్దదెబ్బ బ్రిటన్ ముస్లింలీగు కలిసి చేసిన కుట్రకు కాంగ్రెసు లొంగిపోయినట్లు చాలమంది అస్సాంప్రజలు భావిస్తున్నారు....మాకు నాయకత్వం లోపం కాదు. గాంధీజీ మా అండవున్నారు."

కాంగ్రెసు తీర్మానంలో హృదయ పరివర్తనం లేదట!

లీగ్ నాయకుని వ్యాఖ్య

లాహోరు, జనవరి 8

అఖిలభారత ముస్లింలీగ్ వర్కింగ్ కమిటీలో సభ్యుడైన షేక్ కరమతాలీ కాంగ్రెసు తీర్మానాన్ని విమర్శిస్తూ ఇలాచెప్పాడు:

"డిసెంబరు 6 వ తేదీ బ్రిటిష్ ప్రభుత్వం చేసిన ప్రకటనను ఎలాగైతేనేమి కాంగ్రెసు నాయకులామోదించారు. కాని, ఇప్పుడు కావలసింది హృదయ పరివర్తన; మాటలు పొందికకాదు. అస్సాం, సరిహద్దు రాష్ట్రాలకూ, సిక్కులకూ వారిచ్చిన సలహాచూస్తే (ఇష్టంలేనప్పుడు వేరైపోవచ్చు అనేది). కాంగ్రెసునాయకుల మనోభావాలు తేటతెల్లం అవుతాయి. గ్రూపింగుపద్ధతిని నిర్నిబంధంగా ఒప్పుకోవడం ఆచరణయోగ్యమైన రాజనీతి."

బీహారుకు గఫార్‌ఖాన్ రాక

పాట్నా, జనవరి 10

బీహార్ బాధితుల విషయమై స్వయంగా తెలుసుకొనేటందుకు అబ్దుల్ గఫార్‌ఖాన్ నిన్న యిక్కడికి వచ్చారు. రాజకీయ సంకుచితత్వంవల్లనైతేనేమి, ప్రజాసేవకుల సంకోచాలవల్లనైతేనేమి, బాధితులకు సహాయంఅందవలసినంతగా అందలేదని తెలుసుకొని, స్వయంగా వచ్చి సహాయంచేయడానికి తాను నిశ్చయించుకొన్నట్లు గఫార్‌ఖాన్ పత్రికా విలేఖరులతో చెప్పాడు.

నందిగామలో విద్యార్థుల సమ్మె

కాంగ్రెసువాదుల సహకారం

(మా విలేఖరి)

నందిగామ, డిసెంబరు [illegible]

నందిగామ హైస్కూలులో ఆరవఫారం విద్యార్థులు 6 గురిని డిస్మిస్ చేశారు. వెంటనే పాఠశాలలో సర్వవ్యాపితసమ్మె 9 తేదీనుండి ప్రారంభమయింది. విద్యార్థి ప్రతినిధులు, స్థానికపెద్దలు కొందరు హెడ్‌మాస్టరును ఈ విషయమై కలుసుకున్నారు. కాని, ఆయన నిలిపినవారిని పరీక్షకు కట్టడానికి ఒప్పుకోలేదు. స్థానిక కాంగ్రెసువాదులుకూడా సమ్మెకు సహాయపడుతూ స్వయంగా పికెటింగ్‌లో పాల్గొంటున్నారు.

హిందూ హైస్కూలులో సమ్మె

డిటెన్షన్ విధానానికి వ్యతిరేకంగా

బెజవాడ, జనవరి 11

హిందూ హైస్కూలు హెడ్‌మాస్టరు 11 మంది విద్యార్థులను డిస్మిస్ చేశాడు. 25 మంది విద్యార్థులను వార్నింగులిస్టులో కట్టాడు. దీనికి వ్యతిరేకంగా నిన్న స్కూలు ఫైనల్ విద్యార్థులుమాత్రం సమ్మెచేశారు. నేడు అందరు విద్యార్థులు సమ్మె ప్రారంభించారు. శాంతియుతంగా పికెట్‌చేస్తున్న పికెటర్లను త్రోసుకుంటూ, త్రొక్కుకుంటూ ఆర్. ఎస్. ఎస్. విద్యార్థులు కొందరు స్కూలుకు వెళ్ళారు.

ఈ చర్యను విద్యార్థులంతా నిరసించుకొన్నారు. సమ్మె జయప్రదంగా కొనసాగటంచూసి హెడ్మాష్టరు పోలీసుల కోసం కబురుపంపి తెప్పించాడు. పోలీసులు శాంతియుతంగా పికెట్‌చేస్తున్న విద్యార్థులను లాఠీలతో పొడిచారు. మొత్తం 800 మంది విద్యార్థులకు 130 మంది లోపు మాత్రం స్కూలుకు వెళ్ళారు.

ఢిల్లీ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమ్మె

జనవరి 12 నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 10

ఢిల్లీ రాష్ట్రంలోని ప్రాథమికోపాధ్యాయులు జనవరి 12 నుంచి సమ్మె చేస్తామన్నారు.

ఉపాధ్యాయులకిస్తూన్న జీతాలు పెరగాలి, సార్జెంటు స్కీములో ఇచ్చిన స్కేళ్ళుకూడా యుద్ధానికి పూర్వంనాటివి. అవి నేటి పరిస్థితులకు చాలవు. కనుక కొత్తస్కేళ్ళు నివ్వాలి. అనేవి వారి కోరికలు.

నూజివీడులో దొంగవర్తకుల అరెస్టు

నూజివీడు, జనవరి 10

నూజివీడులో పెద్ద ఎత్తున దొంగవ్యాపారం సాగిస్తున్న పెనుగొండ రంగారావు బట్టలకొట్టులో నేడు 1100 గజాల గుడ్డ పట్టుబడింది. ఇతని కొట్టులోనే కొంత పంచదార కూడ దొరికింది. ఫ్యాక్టరీలో బియ్యం వగైరా, కొన్ని సిమెంటుబస్తాలు పట్టుబడి[illegible]

అఖిల భారత కాంగ్రెసు కమిటీ తీర్మానం

బ్రిటిష్ సవాలుకు లొంగుబాటు

బ్రిటిష్ ప్రభుత్వం డిసెంబరు 6 వ తేదీ న ప్రకటనను (నిర్బంధ గ్రూపింగును గీకరించి తీరాలి - అనేది) ఆమోదిస్తూ అఖారత కాంగ్రెసు కమిటీ తీర్మానించింది.

బ్రిటిషు ప్రణాళికను అంగీకరించిన తరు సామ్రాజ్యవాదానికి - కాంగ్రెసు నాయ కుని మధ్య మొట్టమొదటిసారి జరిగిన పర్షణలో కాంగ్రెసు నాయకత్వం అడుగు వెనక్కు వేసింది. సామ్రాజ్య మల యొకట తలవొంచింది.

కాంగ్రెసు యింతవరకు యేమేమి చెబుతూ ఉందో, వాటన్నిటికీ డిసెంబరు ప్రకటన సవాలు.

అంతిమ నిర్ణయం తమదేనని బ్రిటన్ చెప్పింది

రాజ్యాంగ నిర్మాణసభకు సర్వాధికారాలు ంటవని, అంతిమ నిర్ణయం తమ చేతు నే వుంటుందని, బ్రిటిష్ ప్రభుత్వం ...

రాష్ట్రాన్ని పంజాబులోనూ బలవంతంగా కలుపుకోడానికి వారు ప్రయత్నిస్తారు.

రాష్ట్రాల స్వయంనిర్ణయహక్కు: కాంగ్రెసు పరిష్కారమార్గం

ఈ రాష్ట్రాల స్వయంనిర్ణయాధికారాన్ని కాంగ్రెసు తీర్మానం ఎలా కాపాడుతోంది? బ్రిటిష్ ప్రణాళికలోను, డిసెంబరు ప్రకటన లోను, ఉన్న నిర్బంధ గ్రూపింగుకు లోబడవద్దనీ, ఒక రాష్ట్రాన్ని మరొక రాష్ట్రం బలవంతంగా కలుపుకోవడం మంచిదికాదని ఆ యా రాష్ట్రాలవారికి విజ్ఞప్తి చేయడంద్వారా కాదు. వయోజన వోటింగు పద్ధతి ప్రకారం ప్రజలేమి కోరితే అలా చేయాలని సూచిం చడంద్వారా కూడ కాదు. ముస్లింలీగుకు ...

బి. టి. రణదివె

ప్రజాశక్తి చందా వివరాలు

సంవత్సరం చందా	రు. 24—0—0
అర్ధ సం॥ చందా	12—0—0
విడిపత్రిక	0—1—0
వార్తపత్రిక	0—3—0

వీట్-నామ్ రిపబ్లిక్ మహోజ్వల స్వాతంత్ర్య గాథ

ఫ్రెంచి పెట్టుబడిదారుల కుట్ర ఫలించదు

[వీట్ - నామ్‌లో యుద్ధపరిస్థితులను పరిశీలించడానికి వలసమంత్రి వచ్చిపోయాడు. వీట్ - నామ్ అధ్యక్షుడు తనను కలుసుకొమ్మని విజ్ఞప్తిచేసినా లెక్కచేయక కలుసుకోకుండా వెళ్ళిపోయాడు. పైగా ఆయనపై అనేక నిందారోపణలు చేసి యుద్ధంద్వారా పరిస్థితులు చక్కదిద్దుతామని బెదరించాడు. వలసమంత్రి ఈ మొండి ధోరణికి కారణం ఏమిటి? వీట్ - నామ్ రిపబ్లిక్ చరిత్ర ఏమిటి? అన్న విషయాలను ఈ వ్యాసం స్పష్టపరుస్తుంది]

రెండవ ప్రపంచయుద్ధానంతరం, వలస రాజ్యవాదిసత్వాన్ని ఎదిరించి తీవ్రయుద్ధం గావించి స్వతంత్ర రిపబ్లిక్‌ను స్థాపించు కొన్న వీట్-నామ్, ఇండొనీషియాలనుబాచి ...

వీట్ - నామ్‌లో స్వాతంత్ర్య ఉద్యమం బాగా వృద్ధిచెందింది. కాని, 1939 లో యుద్ధం రాగానే, తిరిగి నిర్బంధవిధానం హెచ్చింది. 1940 లో ఫ్రాన్సు జర్మనీకి లొంగిపోయింది. ...

వలసదేశంగా మార్చాలని చూస్తున్నారు. ముఖ్యంగా కొచిన్ చైనాపై అధికారం వదులు కోడానికి వాళ్ళిష్టపడటంలేదు. కొచిన్ చైనాలో వరిపంట బాగాపండుతుంది. ఇంకా రబ్బరు ...

జపానుపై ప్రతిఘటన

రిపబ్లిక్ పుట్టుక

ఫ్రెంచి ఆక్రమణ

జాతీయోద్యమ వ్యాప్తి

సైనిక దాడియేగాని రాజకీయ కుట్రకూడా వుంది

మార్చి ఒడంబడిక షరతులు

ఫ్రెంచి కమ్యూనిస్టుల ఆందోళన

గుత్తవ్యాపారుల్మల కుట్ర

లండన్ చర్చల నాటకానికి తెరవేసిన కథ

బర్మాలో ప్రజాఉద్యమ విజృంభణ

(మా విలేఖరి)

కలకత్తా, జనవరి 7

క్రిందటి సంవత్సరం బర్మా ప్రభుత్వం ప్రజలవద్ద 10 లక్షల టన్నుల బియ్యం కొనాలనిసంకల్పయించి, కేవలం టాఏజంట్లను నియమించింది కాని. ప్రభుత్వం నిర్ణయిం చిన ధరల ఈ ఏజంట్లు కొనలేక; చాలా ఎక్కువ ధరలిచ్చి కొన్నారు రెండువంతుల రైతు కిచ్చి, ఒ వంతు తమ జేబుల్లో వేసు ...

ప్రజా నాయకుల్ని ఉపయోగించుకోవాలని ఒక ఎత్తు వేశారు. రాజీచేసుకోవడానికి లండన్ రమ్మని కబురుపంపారు. ... ఫాసిస్టు లీగ్ నాయకులు కూడా, ... నుంచి కొన్ని అధికారాలు వంపాదిం చాకి యీ ప్రజావెల్లువను ఉపయోగిం కోవాలని తలచారు. వెంటనే ఆహ్వానం అంగీకరించి లండనుకు బయలుదేరా ...

రైతుల తిరుగుబాటు

కార్మికోద్యమ విజృంభణ

ప్రజావెల్లువను అణచడానికి సామ్రాజ్యవాదుల ఎత్తు

బర్మా స్నేహాన్ని అమ్మడానికి వెళ్ళాడట

లండన్‌లో ఆంగ్‌సాన్

తూర్పుగోదావరి జిల్లా పార్టీ మహాసభ



★
60 సంవత్సరాల వృద్ధు
కామ్రేడ్ సూరెడ్డి
అత్యుత్సాహంతో పాల్గొన్నారు
★



పదివేలమంది పాల్గొన్న బహిరంగసభలో ఒక భాగం



వివిధప్రాంతాల నుండి వచ్చిన ప్రతినిధుల్లో కొందరు

26 వ ఆంధ్ర రాష్ట్ర విద్యార్థి మహాసభ (కాకినాడ)




కామ్రేడ్ గౌతమ ఛటోపాధ్యాయ
(ప్రధాన ఉపన్యాసకుడు)

★
ముస్లిం
విద్యార్థి
ప్రతినిధులు
★





★
హరిజన
విద్యార్థి
ప్రతినిధులు
★



గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు
(సభా ప్రారంభకుడు)



బహిరంగసభలో ఒక దృశ్యం .

END OF ISSUE